తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
06 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :

పెట్రోల్ బంకు నడపడంలో మహిళలు

# ఆదర్శంగా నిలవాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 5 (జనం సాక్షి)**
పెట్రోల్ బంకు నడపడంలో మహిళలు ఆదర్శంగా నిలవాలని, మహి ళలను లక్షాధికారులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో గల మహిళా ప్రాంగణం సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించి, నిర్వహణ, సేవల నాణ్యతను పరిశీలించారు. డిఆర్డిఏ జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఈ బంక్‌ను మహిళలే స్వయం గా నిర్వహిస్తుండడం చాలా గర్వకారణమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కోటీశ్వరులుగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల చేతిలో పెట్రోల్ బంక్ నిర్వహణ అన్నది మహిళా సాధికారతకు ఒక మైలురాయి అన్నారు. మహిళలు ఇప్పుడు ఉద్యోగాలకే పరిమితమయ్యే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలను సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. మహిళల చేతుల్లో ఉన్న ఈ పెట్రోల్ బంకు ఒక ఆదర్శంగా నిలవాలని అన్నారు. పెట్రోల్ బంక్‌లో నిర్వహణ సంబం ధిత వివిధ అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్, రోజువారి అమ్మకాలు, యూపీఏ ట్రాన్సాక్షన్ వివరాలను పరిశీలించి, ఖచ్చితమైన లెక్కలు ఉండాలని సూచించారు. అలాగే, వినియోగదా రులకు అనుకూలంగా స్టాక్ బోర్డు, సిటిజన్ చార్ట్, అత్యవసర నెంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి అని హితవు పలికిన కలెక్టర్, ఖాళీ బాటిల్స్‌లలో పెట్రోలు అమ్మకూడదు ఇది చట్ట విరుద్ధం. లీగల్ మెట్రాలజీ శాఖ తరచుగా తనిఖీలు చేసి నాణ్యత, పరిమాణాలను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అలాగే, బంక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మౌలిక అవసరాలను కల్పించాలన్నారు. ఈ సందర్భముగా కలెక్టర్, పెట్రోలు పోసుకోవడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకు న్నారు. వినియోగదారులు మహిళలు నడుపుతున్న బంక్‌లో సురక్షితంగా, వేగంగా సేవలు అందుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఏ సూర్యారావు, ఏపిఎంలు సంబంధిత అధికారులు, జిల్లా మహిళా సమైక్య ప్రతినిధులు, బంక్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేసీఆర్ వల్లనే కాళేశ్వరం అద్భుతం

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి):**
కాళేశ్వరం లాంటి అద్భుతమైన కట్టడం కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మె ల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కాలేశ్వరం ప్రాజెక్టు పైన ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ను మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షు రాలు హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఉపాధ్య క్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సి పల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్‌లు, మెదక్, నర్సాపూర్ పార్టీ నాయకులతో వీక్షించారు. అనంతరం మాట్లా డుతూ కాలేశ్వరం ఒక పెద్ద ప్రాజెక్టు అది కెసిఆర్ వల్లనే సాధ్యమైంది అన్నారు. అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని అన్నారు. కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని కెసిఆర్ ఈజ్ కెసిఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఏమీ చేయలేరని అన్నారు.భవిష్యత్తులో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. తెలంగాణ రైతులను కాపాడుకుంటామన్నారు. కాలే శ్వరం ప్రాజెక్టు పైన మాజీ మంత్రి హరీష్ రావు పవర్ ప్రజెంటేషన్ చేసిన విధానాన్ని విన్న నాయకులందరూ గ్రామాలలో మండ లాలలో పట్టణాలలో మీడియా సమావేశాలు ఏర్పా టు చేసి ప్రజలకు వివరిం చాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీ అధ్యక్షురాలు హేమలత శేఖర్ గౌడ్, జెడ్పి ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, మెదక్, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్‌లు మల్లికార్జున గౌడ్, పల్లె జితేందర్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, హవేలీ ఘనపూర్, శంకరంపేట్ ఆర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి పట్లూరి రాజు, సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్‌కె శ్రీనివాస్, భీమరి. కిషోర్, విజయలక్ష్మి,పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి జుబేర్ అహ్మద్, కండేల.సాయిలు మెదక్, నర్సాపూర్ నియోజ కవర్గంలోని ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 5(జనం సాక్షి)**
అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు సరైన సమయం లో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలోని గంజిపేట అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు, బాలింతల కు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలను ఆంగ్ల అక్షరాభ్యాసం చేయించి, వారు సరైన సమాధానాలు చెప్పడాన్ని ప్రశం సిస్తూ, ఇలా ప్రతి ఒక్కరు చెప్పగలగాలన్నదే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బాలలకు మంచి విద్యాను అందించి వారి పునాదులు మరింత బలోపేతం చేయాలని అన్నారు. కేంద్రంలో చిన్నారుల బరువు,ఎత్తులను పరి శీలించి, తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. డేటా నమోదు కోసం ఉపయోగిస్తున్న మొబైల్ యాప్‌ను తనిఖీ చేసి,సమాచారం నిబంధనల ప్రకారం క్రమంగా ఖచ్చితంగా నమోదు చేయాలని అంగన్వాడీ టీచర్‌ను ఆదేశిం చారు. పిల్లల్లో సామ్, మ్యామ్ లాంటి పోష కాహార లోపాలు ఏర్పడకుండా, వారికి సమ తుల్యమైన పోషణ అందించి, ఆరోగ్యం గా ఉండేలా చూసుకోవాలి అన్నారు. పోషన్ ట్రా కర్, ఎన్‌హెచ్‌టీఎస్ మిగతా 5లో..




## శ్రీ రియాన్స్‌సు పరిశ్రమలో గ్యాస్ లీక్

### 8 మందికి అస్వస్థత

**తూప్రాన్ ఆగస్టు5( జనం సాక్షి):**
మనోహరాబాద్ మండలం కూచారం పరిధి లో గల శ్రీ యాన్స్ ల్యాబ్ లిమిటెడ్ పరిశ్రమ లో పైప్ లైన్ లీకేజీ కావడంతో 8మంది కార్మికులకు అస్వస్థత గురైయ్యారు. ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడ్డా కార్మికులు, కార్మికులు పనిని నిర్వహిస్తున్న క్రమంలో కెమికల్ పైప్ లీకేజీ కావడంతో కార్మికులు లీకైన కెమికల్ గ్యాస్ పీల్చుకుని అస్వస్థకు గురయ్యారు, తక్షణమే కార్మికులను అంబులెన్స్‌లో ప్రైవేట్ మిగతా 9లో..

# అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. టి.జి.ఎంఎస్ఐడిసీ ప్రాజెక్టు పరిధిలో రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలం లోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/ జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ (మెటర్నిటీ చైల్డ్ హెల్త్) సెంటర్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను మిగతా 6లో..




# బుద్ధారం గ్రామంలో త్వరలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా

**రేవల్లి, ఆగస్టు 05 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండలంలోని బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వనపర్తి బ్రాంచ్‌కు సంభందించిన ఎల్ఎమ్ శివ కుమార్, ఆర్సిటీ అనిల్ కుమార్‌లు మంగళవారం బుద్ధారం గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపారు. అనంతరం బ్యాంకు ఏర్పాటయ్యే భవనం దగ్గర బ్యాంకు కు సంభందించిన బోర్డును పెట్టారు. దసరా లోపు బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అచ్యుత రామారావు, శ్రావణ్ కుమార్, చంద్రయ్య, జగపతి రావు, కృష్ణయ్య, రాజన్న తదితరులు ఉన్నారు.

# చాకల్ పల్లి వాసికి బెంగుళూరు విశ్వవిద్యాలయంలో సన్మానం




**రేవల్లి, ఆగస్ట్ 05 (జనంసాక్షి) :** బెంగుళూరు విశ్వవిద్యాలయం వెంకటగిరి గౌడ ప్రాంగణంలో ఆచార్య కె. ఆశాజ్యోతి సాహిత్యంపై ఆగస్టు 4, 5 తేదీలలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో గోపాల్ పేట్ మండలంలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన డాక్టర్. పోతుల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఆచార్య కె. ఆశాజ్యోతి రచనలు-మానవీయత అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. అందుకు గాను ఆయనను విశ్వవిద్యాలయ సదస్సు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జైశంకర్ శెట్టి, సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, యోగి వేమన విశ్వవిద్యాలయం కడప బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ వాసిలి వసంత కుమార్ యోగాలయ ఫౌండర్ హైదరాబాద్, ఆచార్య జనార్ధనం బెంగుళూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, మాధురి వాషింగ్టన్ యూఎస్, డాక్టర్ ప్రభాకర్ బెంగుళూరు విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ సదస్సు నిర్వాహకులు ఆచార్య కె. ఆశాజ్యోతి మొదలైన వారు పాల్గొన్నారు.

# నర్మెట్టలో కొత్తరాతి యుగం నాటి పనిముట్టు

**నంగునూరు, ఆగస్టు 5, (జనం సాక్షి)**





సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్టలోని పాటిగడ్డ మీద మంగళవారం కొత్త రాతి యుగం నాటి పనిముట్టును ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, నంగునూరుకు చెందిన కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. పాటి గడ్డ మీద పరిశీలిస్తున్న సమయంలో ఈ పనిముట్టు లభించిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ పనిముట్టు గుండ్రగా ఉండి మధ్యలో రంధ్రం ఉందన్నారు. ఈ పనిముట్టును కంకణ శిల అంటారని చెప్పారు. ఈ పనిముట్టు ద్విభుజాకారంలో ఉండి 7 సెం.మీ.ల ఎత్తు, 5 సెం.మీ.ల వెడల్పు, 4 సెం.మీ. మందం కల్గి మధ్యలో రంధ్రం కల్గి ఉన్నదని చెప్పారు. కింది వైపు నూరిన ఆనవాళ్లు ఉంటే అది రాతి గొడ్డలి అని పిలుస్తారని తెలిపారు. రంధ్రం మధ్యలో కట్టెను అమర్చి గొడ్డలిగా పూర్వ మానవులు వాడుకునే వారని తెలిపారు. ఈ పని ముత్తులు అలాంటిది ఏం లేకపోవడం వల్ల దీనిని ఆ కాలంలో బరువులు తూయడానికి ఉపయోగించారని చెప్పవచ్చు అన్నారు. ఈ పని ముట్టు కొత్త రాతి యుగం చివరి దశ కాలం క్రీస్తు పూర్వం 2500 నాటిది అయి ఉంటుందని తెలిపారు. దీని వయసు సుమారు 4,500 సంవత్సరాలు ఉంటుందని వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో ముదిరాజులకు అవకాశం కల్పించాలి

## మండల ముదిరాజ్ నాయకులు గట్టు శ్రీనివాస్ ముదిరాజ్




**నంగునూరు, ఆగస్టు 5 (జనం సాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు ముదిరాజ్ లకు అవకాశం కల్పించాలని మండల ముదిరాజ్ నాయకులు శ్రీనివాస్ అన్నారు .నంగునూరు మండలం ముదిరాజుల ముఖ్య నాయకుల సమావేశం పెట్టుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా 24 గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో మేము ముదిరాజులం మేమంతో మాకంత నినాదంతో అన్ని పార్టీలకు ముదిరాజ్ నాయకులు అల్టిమేట్ జారీ చేయడం జరిగింది అన్ని పార్టీలలో ముదిరాజులను అవకాశాలు కల్పించాలని లేదంటే అన్ని పార్టీలకు ముదిరాజులు బుద్ధి చెప్పే రోజు ముందట ఉన్నదని ముదిరాజ్ నాయకులు మాట్లాడడం జరిగింది. నంగునూరు మండలం ఏర్పడి ఏళ్లు కావస్తున్న ముదిరాజు నాయకులని ఎదగకుండా అగ్రవర్ణాలు ప్రయత్నిస్తున్నాయి ఇప్పుడైనా ముదిరాజ్ యువత మేలుకో మనమెంతో మనకంత సాధించుకుందాం అంటూ 24 గ్రామాల నాయకులు కూర్చుండి చర్చించుకోవడం జరిగింది. ఐదారు రోజులలో అన్ని గ్రామాలు తిరిగి ముదిరాజుల భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుంది. కార్యక్రమంలో గ్రామాల ముదిరాజ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన అన్నా చెల్లెలు

**మిడ్జిల్ ఆగస్టు 5 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర స్థాయి 11వ అథ్లెటిక్ పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి కుమారుడు జ్ఞానేశ్వర్ రెడ్డి, కూతురు పౌర్ణమి ఇద్దరూ అన్నా చెల్లెలు రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటారు. ఈ నెల 3,4 తేదీలలో హనుమకొండ లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పౌర్ణమి అండర్ 18 బాలికల విభాగంలో డిస్కస్ త్రోలో 30.06 మీటర్లు విసిరి గోల్డ్ మెడల్ సాధించింది. షాట్ పుట్ విభాగం లో 9.68 మీటర్లు వేసి బ్రాంచ్ మెడల్ సాధించింది. జ్ఞానేశ్వర్ రెడ్డి డెకత్లాన్ పోటీల్లో రెండో స్థానం పొంది సిల్వర్ మెడల్ సాధించాడు. వీరిద్దరూ మహబూబ్నగర్ స్టేడియం గ్రౌండ్ కోచ్ సునీల్ దగ్గర శిక్షణ పొందుతున్నారు.

# ప్రమాదవశాత్తు కాలువలో పడిన వ్యక్తి మృతి

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 5 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం జూరాల కుడి కాలువలో ప్రమాదవశాత్తు జారిపడిన ఓ గుర్తు తెలియని వ్యక్తి సోమవారం మృతి చెందాడు. గాలింపు చర్యలో భాగంగా గద్వాల అగ్నిమాపక శాఖ ఆఫీసర్ లక్ష్మన్న నాయుడు సందీప్ రవి ప్రకాష్ జములమ్మ రిజర్వాయర్ సమీపంలో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు పుదీన్నే పెంచలయ్యగా గుర్తించారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో

**ఉర్కొండ ఆగస్టు 05, (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా నిర్మించాలని మండల ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. మంగళవారం రోజు మాదారం గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. లబ్దిదారులతో మాట్లాడి తొందరగా బేస్మెంట్ వరకు పనులను పూర్తి చేసుకోవాలని, ఇంకా పనులు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ నర్సింహా, పంచాయతీ కార్యదర్శి పి. కృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సదాశివపేట ఏపిఎంగా కొమ్ముర్రి శ్రీనివాస్

**సంగారెడ్డి, ఆగస్టు 5 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఏపిఎం గా డాక్టర్ కొమ్ముర్రి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు పటాన్చెరువు ఏపీఎంగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ సదాశివపేటకు బదిలీపై వెళ్లారు సదాశివపేటలో విధులు నిర్వహించిన నరసయ్య మునిపల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపిఎం కొమ్ముర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళా సంఘాల వారు సహకారంతో అధిక రుణాలు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అన్ని మహిళా సంఘాల వారు సకాలంలో రుణాలు చెల్లించాలని సూచించారు.

# చేర్యాల ప్రాంత ఇక్కట్లపై ఆలోచన చేయకపోతే స్థానిక సంస్థల్లో ఇక్కట్లు తప్పవు

## చేర్యాల డివిజన్ అంశంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించాలని విజ్ఞప్తి

## చేర్యాల జేఏసీ చైర్మన్ డా.ఆర్ పరమేశ్వర్

**చేర్యాల ఆగస్టు 05 (జనంసాక్షి) :**



ఈ నెల 12న విద్యా సంస్థలకు బంధు పిలుపునిచ్చిన సందర్భంగా నేడు ప్రతి పాఠశాలకు ప్రతి విద్యార్థికి రెవెన్యూ డివిజన్ అంశం ప్రాధాన్యత తెలువాలని కోరుతూ మంగళవారం చేర్యాల జేఏసీ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత పరిధిలో ఉన్నటువంటి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట, మండలాల పరిధిలో పని చేస్తున్న ప్రతి ప్రధానోపాధ్యాయులు, ప్రతి ఉపాధ్యాయులు, మీ పాఠశాలలోని విద్యార్థు లకు చేర్యాల ప్రాంత వైభవాన్ని, చేర్యాల రెవిన్యూ డివిజన్ అంశం యొక్క ప్రాధాన్యతను వివరించాలని విజ్ఞప్తి చేశారు. నేడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులే రేపటి ఈ ప్రాంత నిక్కరైన హక్కుదారులు, వారసులు, పట్టాదారులు కాబట్టి ఈ ప్రాంతం యొక్క భౌగోళిక, సామాజిక, రాజకీయ పరిపాలన పై స్పష్టమైన అవగాహన ఆలోచన కలిగి ఉండాటానికి ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయవలసిందిగా కోరారు. చేర్యాల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాయకులు, రానున్న స్థానిక సంస్థల టికెట్ల కోసం మీ పార్టీ ఇంచార్జిల వద్దకు పరిగెత్తకండి, ఈ ప్రాంత ప్రజల ఇక్కట్ల గురించి ఆలోచన చేయండి, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను, అవసరాలను పక్కకు పెడితే రేపు రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల చేత మీకు ఇక్కట్లు తప్పవని, ఓట్ల కోసం గ్రామాలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయడం కాదు, ప్రజలను రెవెన్యూ డివిజన్ అంశంపై సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయండి అని అన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపె బాలనర్సయ్య, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, కొరెడ్ల రాజిరెడ్డి, ఈరి భూమయ్య, ఎక్కలదేవి సుధాకర్, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నర్సింహా చారి, గడిపె రవి,కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్, సత్తాల మహేష్, మల్లం అంజయ్య, సుంకోజు రజిత, నిమ్మల పర్శరాములు, దాసరి హరిబాబు, సిద్దిరాం భద్రయ్య, మ్యాక యాదయ్య, నర్సిరెడ్డి, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహాధర్నాను విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి):** ఈనెల 7న మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరుకానున్నారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించే స్థలాన్ని మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు హేమలత శేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం సంపూర్ణ రుణమాఫీ చేయలేదు, సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదు, రైతు భరోసాను రైతులకు ఇంకా పూర్తి చేయలేదు,దీనికి నిరసనగా రైతులతో కలిసి రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కావున జిల్లాలో రుణమాఫీ కానటువంటి రైతులందరూ ఈ ధర్నా లో పాల్గొని ప్రభుత్వానికి తమ డిమాండ్ తెలియజేయాలని అన్నారు. రైతు మహా ధర్నాలో మెదక్ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు అందరు తమ గ్రామాలలో, పట్టణాల్లో రుణమాఫీ కానీ రైతులను తీసుకొనివచ్చి రైతు మహా ధర్నాలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు ఆర్కే శ్రీనివాస్, జయరాజు, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు ప్రభురెడ్డి, ఏనుగుల రాజు,కండెల సాయిలు, శంకర్, జుబర్ అహ్మద్, మోహన్ నాయక్, నగేష్, పోచయ్య, రవి కిరణ్, భువన్ తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ రహితగా మెదక్ జిల్లాను మార్చుదాం

**- జే.బీ.ఎం అధ్యక్షులు మహేష్ రెడ్డి**



**టేక్మాల్, ఆగస్ట్ 5 (జనం సాక్షి)**
మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేసి మెదక్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుదామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలల పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను ఉపాధ్యాయులను వారి తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్‌ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జులై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ అధ్యక్షులు రిషికేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ రెడ్డి కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారం ప్రహరీ క్లబ్‌ను ఏర్పాటు చేసి జిల్లాలో డ్రగ్స్ రూపం మాపడంలో జిల్లా అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి బావి భారత పౌరులను తీర్చిదిద్దంలో పాత్రను పోషించాలని అన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట, ఆగస్ట్ 5 (జనం సాక్షి)**
పట్టణ, మండలానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 8 లక్షల 78000 వేల రూపాయల చెక్కులను సదాశివపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం నాడు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అందేలా ధనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఆపదలో ఉన్నా వరకు అండగా నిలిచేందుకు సీఎం సహాయనిది ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ చదివినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేస్తున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బాధితులకు అండగా ఉంటున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుమిత్రా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, సంగన్న, మాజీ ఎంపీటీసీ మాధవ రెడ్డి, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు కళీం పటేల్, మాజీ మండల్ కోఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్,నాయకులు ఆత్మకూరు సత్యనారాయణ, మోబిన్, పిచ్చ రాగడి శివ,నాగుల విజయ్, ఖమిల్,ఖాజా,నరేష్ గౌడ్,నిజాముద్దీన్, బరాడి శివ, యాదవ్ గౌడ్, యాదన్న, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో శానిటేషన్ తప్పనిసరి

### డిసిఎస్ఓ మండల స్పెషల్ ఆఫీసర్ నిత్యానందం



**చిలప్ చేడ్,05ఆగస్టు జనంసాక్షి :**
మండల కేంద్రమైన చిలప్ చేడ్ గ్రామంతో పాటు చండూర్ సొంప్ల తాండ గ్రామపంచాయతీలలో డిసిఎస్ఓ,మండల స్పెషల్ ఆఫీసర్ నిత్యనందం ఎంపీడీవో ప్రశాంత్ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశా లలను సందర్శించి శానిటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి అంగన్వాడి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ తప్పని సరిగా చేసుకో వాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం ఏర్పాటు చేసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని మిగతా గ్రామాలలో అలాగే పాఠశాలలో ఏ విధంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఎలా ఉందో అడిగి తెలుసుకోవడం జరిగింది. డిసిఎస్ఓ మండల స్పెషల్ ఆఫీసర్ నిత్యానందం, ఎంపీడీవో ప్రశాంత్, ఎంపీఓ తిరుపతి, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.





## అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోండి

**- మాజీ విద్యా కమిటీ చైర్మన్ మంకాల సతీష్**

**కొమురవెల్లి (జనం సాక్షి) :** కొమురవెల్లి మండలంలోని మా పిల్లల చదువులకు అంతరాయం కలిగే వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కొమురవెల్లి మాజీ విద్యా కమిటీ చైర్మన్ మంకాల సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల కొమురవెల్లిలో అడ్మిషన్ తీసుకున్నారన్నారు. కావున తల్లిదండ్రులు యొక్క నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉపాధ్యాయులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా జాతర సమయంలో వలస వచ్చిన వారి పిల్లలు 10 నుంచి 20 మంది పిల్లలు మా పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటారన్నారు. కావున ఇప్పుడు ఉన్న 144 స్ట్రెంత్ 160 వరకు వెళ్లే అవకాశం ఉంది కావున ఇక్కడున్న ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో, ఉత్తర్వుల పేరుతో వేరే పాఠశాలకు పంపించాలని ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు.

## పోసాన్ పల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**కొమురవెల్లి ఆగస్టు 5, (జనం సాక్షి) :** కొమరవెల్లి మండలంలోని పోసాన్ పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా గర్భిణులకు శ్రీ మంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు వెల్ బేబీ షాప్ జిపి లెవెల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమాదేవి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జావిద్, అంగన్వాడీ టీచర్స్ మల్లీశ్వరి, లలిత, ప్రేమలత, మంజుల, రేణుక, భవాని, స్వప్న, తల్లులు శ్రీలక్ష్మి ,అశ్విని, శిరీష, లాస్య తదితరులు పాల్గొన్నారు.

## అధికసాగు విస్తీర్ణ కోసమే.. నాణ్యమైన విత్తన పథకం

**- జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి**

**న్యాల్ కల్, ఆగస్టు 05, (జనం సాక్షి) :** వివిధ రకాల పప్పు ధాన్యాల అధిక సాగు విస్తీర్ణం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాజాగా "నాణ్యమైన విత్తన పథకం" ప్రారంభించిందని జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి అన్నారు. మంగళవారం న్యాల్ కల్ మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మతో కలిసి న్యాల్ కల్ లో పలువురు రైతులు సాగుచేసిన పెసర, కంది పంటలను పరిశీలించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పెసరపంట పూత, పిందె దశలో ఆశాజనకంగా ఉందని పలువురు రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారు. సాగు చేసిన పప్పు ధాన్యాల పంటలు కోత అనంతరం సురక్షితంగా నిల్వచేసి, వచ్చే ఏడాది వర్షాకాలానికి రైతులు అధిక మొత్తంలో పప్పు ధాన్యాలను సాగు చేసేందుకు విత్తన కొరత లేకుండా రైతులకు పంపిణీ చేయాలని ఏడీ బిక్షపతి సాగు చేసిన రైతులకు సూచించారు. మెరుగైన దిగుబడి సాధించేందుకు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం న్యాల్ కల్ లోని డీసీఎంఎస్ లో పంపిణీ చేస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్థానిక రైతులకు ఎరువుల కొరత, తదితర విషయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాల్ కల్ వ్యవసాయ విస్తరణ అధికారి హీనా రాథోడ్, సన్నిత్, రైతులు వెంకట్, వీరన్న, జీవన్, తదితరులు పాల్గొన్నారు.





# ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

### - హాజరైన జహీరాబాద్ ఏడి బిక్షపతి

**న్యాల్ కల్, ఆగస్ట్ 05, (జనం సాక్షి) :** ఆయిల్ ఫామ్ పంట సాగుతో మెరుగైన దిగుబడి సాధించి, అధిక లాభాలు అర్జించవచ్చని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం న్యాల్ కల్‌లోని రైతు వేదికలో మధ్యాహ్నం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓ హీనా రాథోడ్, పలువురు రైతులు హాజరై వీక్షించారు. ఆయిల్ ఫామ్ సాగుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీ వివరాలు, సాగు విస్తీర్ణం, కలిగే ప్రయోజనాలు, సస్యరక్షణ చర్యలు, పెట్టుబడులు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ ఉన్నతాధికారులు స్థానిక రైతాంగానికి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు హాజరయ్యారు.

## అంగన్వాడి ఇంచార్జి పర్యవేక్షకులుగా సద్గుణ, విజయలక్ష్మి

**న్యాల్ కల్, ఆగస్టు 05, (జనం సాక్షి) :**



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు న్యాల్ కల్, హద్దునూర్ అంగన్వాడి సెక్టర్ ల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు తాజాగా నూతన పర్యవేక్షకులను నియమి ంచినట్లు జహీరాబాద్ డివిజన్ సీడీపీఓ అంజమ్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాల్ కల్ సెక్టర్ పరిధిలోని 24 అంగన్వాడి కేంద్రాలకు సద్గుణ, హద్దునూర్ సెక్టర్ పరిధిలోని 20 అంగన్వాడీ కేంద్రాలకు విజయలక్ష్మిలను పర్య వేక్షకులుగా నియమించారు. ఇదివరకు విధులు నిర్వహించిన పర్యవేక్షకురాలు అనితను మాచ్నూర్ సెక్టార్ పరిధిలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు ఇన్చార్జి పర్యవేక్షకురాలిగా నియమించినట్లు సీడిపీఓ తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**మల్దకల్ ఆగస్టు 5 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ శిక్షణ కార్యక్రమంలో ఆశా,ఆరోగ్య కార్యకర్తలు,ఆరోగ్య పర్యవేక్షకులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూఎన్డిడి దినోత్సవం ఈనెల 11వ తేదీన తప్పనిసరిగా మాత్రలు వేయాలని,ఆరోజు తప్పిన వారికి 18వ తేదీన వెయ్యాలన్నారు.ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుంది.అన్ని స్కూళ్లలోప్రభుత్వ,ప్రైవేటు, కళాశాల,కేజీబీవీ అంగన్వాడి సెంటర్లలో మాత్రాలు వెయ్యడం జరుగుతుందన్నారు. ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము అంగన్వాడి, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ కలసి నిర్వహిస్తారు.ముఖ్యంగా ఐరిస్క్ ఏరియాలలోని పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు తప్పక వేయవలెను సూచించారు.



# అజ్జమరి గ్రామానికి, రోడ్, బస్ సౌకర్యం కల్పించాలి

**సి.పి.ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం**

**చిలప్ చేడ్, ఆగస్టు 05 (జనంసాక్షి) :**

మండలంలోని అజ్జమర్రి గ్రామం మారుమూలన ఉండడం వలన అభివృద్ధిలో వివక్షకు గురవుతుందని సి.పి.ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం అన్నారు. జిల్లా కమిటి సభ్యులు డి.మల్లేశం, శేఖర్ తో కలిసి గ్రామంలో ప్రజాసమస్యల పై సర్వే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలు వివరించారు. ముఖ్యంగా అజ్జమర్రి గ్రామానికి ఎటువైపు నుండైనా సరైన రోడ్ సౌకర్యం. లేదన్నారు. దీనికి పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. గత ప్రభుత్వ ఆయాంలో జోగిపేట సిరిపురం రోడ్ నుండి గంగారం, అజ్జమర్రి,బండ పోతుగల్, ఫైజాబాద్ మీదుగా మెయిన్ రోడ్ వరకు రోడ్ మంజూరు అయి టెండర్ వరకు వెళ్లి నిలిచిపో యింది. ఈ పల్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు.దీని వల్ల 4.గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్ బాగు లేనందువల్ల బస్ సరిగా రావడం లేదన్నారు. చిలప్ చేడ్ మండలంలో అనేక రోడ్ల పరిస్తితి



ఇలానే ఉందని విమర్శించారు. అజ్జమర్రి గ్రామ ంలో చెరువు కట్ట పై సీసీ రోడ్ నిర్మిస్తే బస్ వెళ్ళడం సులువు అవుతుందన్నారు. ప్రస్తుతం జోగిపేట నుండి వచ్చే బస్ ఆదివారం రాక పోవ డం వల్ల జోగిపేట శాంత కు వెళ్లి వారికి ఇబ్బంది అవుతుందన్నారు. గ్రామంలో మిగిలి పోయిన సీసీ రోడ్ డ్రైనేజ్ పనులు వెంటనే పూర్తి చెయ్యాలని, బిటి రోడ్ మంజూరు చేయాలని, జోగిపేట బస్ ఆదివారం కూడా నడపాలని, ప్రతిరోజు సాయంత్రం నర్సాపూర్ నుండి బస్ నడపాలని, మండలంలోని శిలంపల్లి మిగిలిన రోడ్ అన్ని తండాల రోడ్లు పూర్తి చేయాలని ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఈ నెల 12వ తేదీన మండల ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.

## సక్రమంగా అమలు చేయాలి : ఆర్డీవో



**పాపన్నపేట, ఆగస్టు 05 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి రద్దు చేసి నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంను రెవెన్యూ అధికారులు సక్రమంగా అమలు చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి ఆశాఖ సిబ్బందికీ ఆదేశించారు. మంగళవారం పాపన్న పేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. సంబంధిత ధ్రువ పత్రాలను పరిశీలించారు. బాధ్యతతో సమస్యలను పరిష్కరిం చాలని వారికీ ఆదేశించారు. తహసీల్దార్ సతీష్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఆర్ఐ శరత్ ఉన్నారు.

## చేర్యాలలో "యూరియా కొరత" ఇబ్బందుల్లో రైతులు

**పీఏసీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**ఉన్నతాధికారులను కోరిన కాంగ్రెస్ మండల నాయకుడు బండారి సతీష్**

**చేర్యాల ఆగస్టు 05 (జనంసాక్షి) :**

చేర్యాలలో యూరియా సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కోసం గ్రామాల్లో ఉన్న రైతులు చేర్యాల కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయానికి వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పిఏసిఎస్ గోదాంలో సుమారు 200 బస్తాలు ఉన్నప్పటికీ రైతులకు పంపిణీ చేయకుండా మధ్యాహ్నం 3 గంటల వరకే కార్యాలయానికి తాళం వేసుకొని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల నాయకుడు బండారి సతీష్ మంగళవారం ఓ ప్రకటనలో ఉన్నతాధికారులను కోరారు. రైతులకు వర్షాకాలం కావడంతో సమయానికి అనుగుణంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు వేయాల్సిన యూరియా బస్తాలు గోదాంలో దంపు చేసుకుని రైతులకు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత పీఏసీఎస్ అధికారిపై చర్యలు తీసుకొని రైతులకు సకాలంలో ఎలాంటి కొరత లేకుండా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.



## వివాదాస్పదమైన వ్యాఖ్యలు మానుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి**



**హత్నూర, ఆగస్టు 5 (జనం సాక్షి)**

అధికార పార్టీ అండగా ఉందనే ధీమాతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డిపై వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని బిఆర్ఎస్ పార్టీ హత్నూర మండల శాఖ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు.ఎమ్మెల్యే సునిత రెడ్డితో పాటు బిఆర్ఎస్ పట్ల దురుసుగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకుల తీరును నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ నాయకులు దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి చేయాల్సిన క్షీరాభిషేకం శాంతి యుత వాతావరణంలో గాకుండా ఆర్భాటం చేస్తూ అలజడి వాతావరణాన్ని సృష్టించారని వారు విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం మానుకుని ఎన్నికల హామీలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీల అమలు పట్ల దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నర్సిం లు, పార్టీ మండల యువజన అధ్యక్షుడు కిషోర్, నాయకులు శ్రీకాంత్,నర్సింలు,శేఖర్, ఇబ్రాహీం, యాదయ్య, కృష్ణ, వీరెందర్, రమేష్ ఉన్నారు.

## ఇమామ్ మోజంలకు గౌరవ వేతనం ఇవ్వాలి



**శివ్వంపేట ఆగస్ట్ 5 జనంసాక్షి:** గత ప్రభుత్వం ఇచ్చినట్టుగా ఇమామ్ మోజంలకు గౌరవ వేతనం ఇవ్వాలని మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు ఎండి. లాయక్ మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనాన్ని ఇలాంటి నిబంధనలు లేకుండా ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదాయ సర్టిఫికెట్ అడుగుతుంది, మరి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తున్నారని, అటువంటి వారికీ ఆదాయ సర్టిఫికెట్లు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం అడగడం సమాంజసం కాదన్నా రు. ఆధార్ కార్డు, పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని లాయక్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంకా ఇదే ప్రకారం ఇచ్చారు, కానీ ఇప్పుడు ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం వలన వేలాది మంది ఇమామ్ మౌజంలు ఇబ్బందిపడుతున్నారని లాయక్ చెప్పారు. ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి




**జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి):**
పేద ప్రజలకు, కార్మిక వర్గాలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహబూబ్ నగర్ జిల్లా 23వ మహాసభల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రదర్శన, బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్న తరుణంలో జిల్లా 23వ మహాసభలు జరగడం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, మహబూబ్ నగర్ జిల్లాకు గుండె ఇలా ఉన్న జడ్చర్ల పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ద్వారా పేద ప్రజలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం దశాబ్దాలుగా సిపిఐ అలుపెరగని పోరాటం చేసిందని, జిల్లాల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన ప్రజా సమస్యలపై, పాలకుల నిర్లక్ష్యపు వైఖరిని ప్రజలకు వివరిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులందరూ తమ గ్రామాలలో పోటీ చేయాలని, కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు ఎవరికోసం పోరాడుతుందో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ముందుగా చంద్ర గార్డెన్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన నేతాజీ చౌరస్తా మీదుగా గౌడ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్, జిల్లా మాజీ కార్యదర్శి పి పరమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, పి సురేష్, బాగి కృష్ణయ్య, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ సి రాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు భార్గవి, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ మహేష్, కే నరసింహ, సత్యనారాయణ రెడ్డి, శ్రీను, అమర జ్యోతి, జంగయ్య, ఆంజనేయులు, మన్సూర్, ఖలీమ్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగాలి

## డిఎంహెచ్వో ఎస్ కే సిద్ధప్ప



**మల్లకల్ ఆగస్టు 5(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ మాసపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్దప్ప, ఎంహెచ్ఎన్ పిఓ డాక్టర్ ప్రసూనరాణి హాజరై ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గుర్చి మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ విరోచనాలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి నివారణ చర్యలు వివరించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు అయ్యే విధంగా చూడాలన్నారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ గురించి డాక్టర్ ప్రసూన రాణి మాట్లాడుతూ గర్భవతుల నమోదు ఆరోగ్య పరీక్షల గురించి సాధారణ కాన్పులో ప్రభుత్వ ఆసుపత్రులలో కావాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఎలాంటి పరిస్థితుల్లో ప్రసవాలు జరగరాదన్నారు. సమావేశానికి ఏఎంసీ టు ఐఎఫ్ఎ మాత్రలు 100 పర్సెంట్ ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ స్వరూప రాణి, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందించాలి



యాప్‌లలో సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యంపై పర్య వేక్షణ కొన సాగిస్తూ, వారికి అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచి ఆహారం, పరిశుభ్రత, అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, కేంద్రా న్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అంగన్ వాడి టీచర్లు రజియా,లక్ష్మి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# తులాభారంలో శక్తిపీఠం స్వామీజీ జన్మదిన వేడుకలు

**నారాయణపేట ఆగస్టు 04 (జనం సాక్షి):**
శక్తి పీఠం ఆధ్వర్యములో ఘనంగా అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం 5వ వార్షికోత్సవం, స్వామీజీ 46వ జన్మదిన వేడుకలు తులాభారంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక శక్తి పీఠం శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానంలో అత్యంత వైభవంగా స్వామీజీ 46వ జన్మదినోత్సవ వేడుకలు భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా.స్వామి శాంతానంద పురోహిత్ జన్మదినోత్సవ సందర్భంగా బెల్లం,బియ్యంతో తులాభార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం 5వ వార్షికోత్సవం సందర్భంగా అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం సేవకులను



సైతం ఘనంగా సన్మానించారు. అనంతరం శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా. స్వామి శాంతానంద పురోహిత్ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శక్తి పీఠం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసు కుటుంబానికి చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 5 (జనం సాక్షి)**
అనారోగ్యం కారణంగా మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కార్పస్ ఫండ్, విడో పెన్షన్ చెక్కులను అందజేశారు. సాయుధ దళ పోలీస్ కార్యాలయంలో ఏఆర్ పిసిగా విధులు నిర్వహిస్తున్న య. శ్రీనివాసులు 2020 సంవత్సరం ఆగష్టు నెలలో కోవిడ్ కారణంగా మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఈ మంగళవారం జిల్లా ఎస్పీ కార్పస్ ఫండ్ క్రింద 49,800 రూపాయాల చెక్కును, విడో పెన్షన్ క్రింద 10,000 రూపాయల చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితిగతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలు సుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏఓ సతీష్, సూపరింటెండెంట్ నాగమణి, శ్రీనివాస్ భార్య స్వాతి పాల్గొన్నారు.

# బాధితుడి కుటుంబానికి అభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం



**రేవల్లి, ఆగస్టు 05 (జనంసాక్షి)**
ఏదుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బంకల దాసు తండ్రి దావీదు (45) ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డికి తెలుపగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయ హస్తం ద్వారా చనిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000/- ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి బాస్కర్ రావు, జూపల్లి శేఖర్ రావు, జూపల్లి నిరంజన్ రావు, డీలర్ బొజ్జలయ్య, ప్రేమయ్య, బోయ నరసింహ, నర్సయ్య, బంకల ఎల్లస్వామి పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడిని అరికట్టాలి

**- అభిజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ పై విద్యాధికారికి ఫిర్యాదు**

**హత్నూర, ఆగస్టు 5 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్‌లో గల అభిజ్ఞ ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని నవాబ్ పేట గ్రామానికి చెందిన చిలిప్ చెట్టి ఎల్లయ్య మంగళవారం స్థానిక మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. తన ఇద్దరు పిల్లలు అభిజ్ఞ పాఠశాలలో కుమారుడు రిషికర్ 7వ తరగతి, కుమార్తె హిమ వర్షిత 5వ తరగతి చదువు తున్నారని వారన్నారు. ఇప్పటివరకూ వారి పిల్లల స్కూలు ఫీజులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూనే చెల్లించానని వారు తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగాలేనందున పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకై టిసిల కోసం అభిజ్ఞ పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించగా వారు దురుసుగా ప్రవర్తిస్తూ అదనంగా డబ్బులు చెల్లిస్తేనే టిసిలు ఇవ్వడం జరుగుతుందని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల దగ్గర అధిక ఫీజులను ముక్కుపిండి వసూలు చేస్తున్న అభిజ్ఞ స్కూల్ ప్రిన్సిపాల్ పై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# ఘనంగా హరికిషన్ నాయక్ జన్మదిన వేడుకలు

**వెల్దండ ఆగస్టు 05 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి అనుచరుడు కాంగ్రెస్ యువ నాయకుడు మూడవత్ హరి కిషన్ నాయక్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు కేక్ తినిపించి హరికిషన్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్య క్షులు పర్వత్ రెడ్డి,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,మాజీ సర్పంచ్ లు రామ చంద్రా రెడ్డి, భాక్య నాయక్, రాములు, కాంగ్రెస్ నాయకులు ఎర్రశ్రీను ముదిరాజ్, తక్కెళ్ళపల్లి శేఖర్, కడారి శ్రీనివాస్ యాదవ్, పుల్లయ్య, వెంకట్ నాయక్, తిరుపతి రెడ్డి, హమీద్, అంజయ్య, లక్ష్మ ణ్ నాయక్, నర్సింగ్ నాయక్, దుబ్బ తండ శ్రీను నాయక్, భరత్ గౌడ్, రాహుల్ నాయక్ చంద్ర శేఖర్,చిన్న నాయక్, గోపాల్ నాయక్, శోభన్, రాజు నాయక్, సురేందర్ రాచూర్ తండా తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫలములు సేకరించుట వేలం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా అటవీ శాఖ పరిధిలో ఫలసాయము 12.08.2025 నాడు డివిజన్ కాంప్లెక్స్ నందు ఉదయం 11.00 గం. లకు వేలం జరుగుననీ జిల్లా అటవీశాఖ అధికారి తెలిపారు. నారాయణపేట రేంజి పరిధిలో 2025 సం. మునకు సీతా ఫలములు సేకరించుట (వి.ఎస్.ఎస్.లకు కేటాయించిన ప్రాంతము మినహా) ఆసక్తికల పాటాదారులపై వేలంలో రూ.5,000/- ధరావత్తు చెల్లించి, వేలం పాటలో పాల్గొన వలెను. మిగతా వివరములకు అటవీశాఖ నారాయణ పేట కార్యాలయ పనిదినముల సమయంలో సంప్రదించగలరని ఆయన కోరారు.

## ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

**- మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 5 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. పట్టణంలో లైసెన్స్ తీసుకోని దుకాణాలను మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం మూసివేయించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. లేనిచో దుకాణాలను మూసి వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్‌కి అటు వైపు కొంత స్థలం ఆక్రమణకు గురవుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్ వెంటనే సర్వే చేయించి కాలేజ్‌కి కేటాయించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లిన కలెక్టర్‌ను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్, మిగతా ప్రొఫెసర్లు, వైద్యులు ఆస్పత్రి కి తాగునీటి వసతి, ప్రధాన రహదారి నుంచి ఆస్పత్రి వరకు వీధి దీపాలు అవసరమని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పలకరిస్తానని ఆమె తెలిపారు. ఆస్పత్రి ఆవరణలోకి వచ్చిన ఆర్టీసీ బస్ ను చూసిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య తో మాట్లాడి ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారీ నుంచి ఆసుపత్రి ఆవరణలోకి బస్సులను నడిపించాలని సూచించారు. తర్వాత ఆస్పత్రి వెనక భాగంలో ఎంసీహెచ్ సెంటర్ నిర్మాణ పనుల ప్రారంభానికి చేస్తున్న లెవెలింగ్ పనులను పరిశీలించారు. లెవెలింగ్ పనులు వేగంగా పూర్తి చేసి ఎంసీహెచ్ సెంటర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభిం చాలని అధికారులకు సూచించారు. చివరగా సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు పూర్తి కావస్తున్న హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రూ.8.50 కోట్లతో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌లో ఇంకా మిగిలిపోయిన డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మా ణం, టాయిలెట్ బ్లాక్ పనుల కోసం అదనంగా రూ.4 కోట్లు మంజూరు అయ్యాయని, ఆయా నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించి పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. సెంటర్ ఆవరణ లో నిరుపయోగంగా ఉన్న వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రానికి చెందిన మూడు మరుగు దొడ్ల కు మరమ్మతులు చేయించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీ ఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ ఈ కృష్ణ మూర్తి, తహసిల్దార్ అమరేందర్ కృష్ణ, ఏ ఈ సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనుపాడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**- ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా బొమ్మనుపాడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మిపాతి గౌడ్, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయీ అవగాహనా చేసారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొంద వచ్చు అన్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు



18 ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తు న్నారని తెలిపారు. అక్షరాస్యత, చట్టపరమైన అవగాహన, ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మిపతి గౌడ్, పంచాయత్ సెక్రటరీ వేణు గోపాల్ అనిల్ కుమార్ ఏఈఓ, వి కుర్మన్న, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్ విద్య డిప్యూటీ సెక్రటరీవిశ్వేశ్వర్

**మల్దకల్ ఆగస్టు 5(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ ఆఫీసర్ హృదయ రాజుతో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో అడ్మిషన్లు అధ్యా పకుల, విద్యార్థుల హాజరు శాతాలను పలు రికార్డులు పరిశీలించారు. అడ్మిషన్లు పెంచడానికి గత కొన్ని సంవత్సరాల నుండి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులపై ఇతర కళాశాలలో చేరి అక్కడ వసతులు పడక తిరిగి వస్తున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని కళాశాలలో చేరే విధంగా చూడాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అధ్యాపకుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇంటర్మీడి యట్ విద్య బలోపేతం కోసం డైరెక్టర్ ఇంటర్మీడి యట్ విద్య కృష్ణ ఆదిత్య ఆదేశాలు అందరూ పాటిం చాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాలకు అభివృద్ధి కోసం ఇటీవల విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. విద్యార్థుల ఆపార్ కార్డులను అప్డేట్ చేయించాలని, విద్యార్థులకు స్కాలర్షిప్లు అందరూ



అప్లై చేసే విధంగా చూడాలని కళాశాల స్టాఫ్ వివరాలను వెబ్సైట్లో తప్పులు లేకుండా పంపిం చాలని సూచించారు. డైరెక్టర్ ప్రవేశపెట్టిన ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ఆన్లైన్ తరగతులను విద్యా ర్థులలో ఎంసెట్,నీట్ తరగతులకు ఉపయో గపడే విధంగా ఉపయోగించాలని సూచించారు. విద్యా ర్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిం చాలని సూచించారు. ప్రిన్సిపల్ జి కృష్ణ, అధ్యాపకులు నరసింహులు, రామాంజనే యులు గౌడ్, గోవర్ధన్ శెట్టి,మాధురి, రాఘవేందర్, నీలవేణి, సుధాకర్,శ్రీకాంత్, బాలకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీలో వీధి కుక్కల స్వైర విహారం

**- భయాందోళన చెందుతున్న విద్యార్థులు**



**జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పద్మావతి కాలనీ రోడ్లపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కల బెడదతో కాలనీ వాసులు, కాలనీలో ఉన్న పాఠశాలల విద్యా ర్థులు భయాందోళన చెందుతున్నారు. పద్మా వతి కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉండడం, కాలనీలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. కాలనీలో పాఠశాలలు ఉండడంతో పాఠశాలలకు వచ్చే చిన్నారులు వీధి కుక్కల కాటుకు గురవుతు న్నారని కాలనీవాసులు వాపోతున్నారు. కుక్కల బెడదకు మహిళలు, చిన్నారులు ఒం టరిగా వెళ్లాలంటే భయానికి గురవుతు న్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పం దించి వీధి కుక్కల బారి నుంచి కాపాడాలని, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వెల్దండ ఆగస్టు 05 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాగుల చంద్రశేఖర్‌కు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన రూ.60 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు కల్వకుర్తి వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ - కేశమళ్ళ కృష్ణ మంగళవారం అందజేశారు. ఈ కార్య క్రమంలో లక్ష్మారెడ్డి ,మాడ్గుల వెంకటయ్య, శివధనుసు,సైదులు, కాటిక రాములు, కొప్పు కృష్ణయ్య, కాగుల మల్లేష్, ఆనందం, విజేందర్ రెడ్డి, పాపయ్య,కాగుల అంజి, అనిల్, సుధాకర్,అజార్, మహేష్, ప్రశాంత్, అరుణ్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి నిర్మాణ పనులను పర్యవేక్షించిన కలెక్టర్



**మక్తల్, ఆగస్టు 05 (జనంసాక్షి)**
మక్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రగతి నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. మక్తల్ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్‌లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని, పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు త్వరగా జరగాలని ఆదేశించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం కృష్ణా మండల కేంద్రంలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ.156 లక్షల నిధులతో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. ప్లాస్టరింగ్ దశలో ఉన్న పిహెచ్‌సీ భవనం లోపల కొనసాగుతున్న మెడికల్ ఆఫీసర్ గది, స్టాఫ్ రూమ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గదులను చూశారు. నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా మరో మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని వారు తెలిపారు. పిహెచ్‌సీ చుట్టూ ప్రహరీ నిర్మాణం ప్రతిపాదనల్లో ఉందా లేదా? అడిగి తెలుసుకున్నారు. జింకల పార్కు ఏర్పాటు కోసం మూడుమల్ శివారులో ప్రభుత్వ స్థలాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించారా ?లేదా? అని రెవెన్యూ అధికారులను అడిగిన కలెక్టర్ వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ.ఈ. కృష్ణ మూర్తి, ఏ.ఈ. సాయి మురారి, మక్తల్, కృష్ణా తహసిలార్లు సతీష్ కుమార్, శ్రీనివాస్, ఎంపీడీఓ రమేష్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను అభినందించిన జిల్లా అదనపు కలెక్టర్

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 5 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3న జరిగిన 11వ తెలం గాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీ లు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో లో జరిగిన పోటీలో జోగులాంబ గద్వాల జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 5 కె.ఎం.వాక్ రేస్ పోటీలు లో అబ్దుల్ కరీం బాష సిల్వర్ మెడల్, 3వేల మీటర్ పరుగు పందంలో నవీన్ సిల్వర్ మెడల్ సాధించారు. మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ వారిని అభినందిం చారు. జిల్లాకు అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయిలో మెడల్స్ తేవడం గర్వకారణం అని జాతీయ స్థాయి లో ప్రతిభ చాటలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బీసన్న, ప్రధాన కార్యదర్శి సతీష్, వైస్ ప్రెసిడెంట్ నాగేష్ బాబు, ఆర్గనైజషన్ సెక్రటరీ అంజి తదితరులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా వాడొద్దు

**-ఏడిఏ కిరణ్ కుమార్**

**చారకొండ, ఆగస్టు 5(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని పిఎసిఎస్, ఆగ్రో రైతు సేవ కేంద్రాల ఎరువుల దుకాణాలను మంగళవారం కల్వకుర్తి ఏడీఏ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎరువుల అమ్మకాలు నిల్వ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులను ఈపీఓ ఎస్ ద్వారా (బయోమెట్రిక్) విధానంలో ఎరువులు అమ్మకాలు జరపాలన్నారు. మండలంలో ఇప్పటి వరకు 1050 బస్తాల యూరియా నిల్వలు అందుబాటులో ఉందని రైతులు ఎవరూ యూరియా కోసం ఆందోళన పడవద్దని తెలియజేశారు. రైతులు మోతాదు కి మించి యూరియా వాడొద్దు అని రైతులకు సూచన చేశారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి తనుజ రాజు, ఏఈఓ వంశీ తదితరులు పాల్గొన్నారు.



## కాటికి పోవాలన్నా.. కష్టమే

**- జనం సాక్షి వార్తకు అధికారుల స్పందన**


కాటికి పోవాలన్నా కష్టమే

**కృష్ణ, ఆగస్టు 5 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో స్మశాన వాటికకు దారిలేక ప్రజల అవస్థలపై సోమవారం జనం సాక్షి ఇబ్బందులకు అద్దం పడు కాటికి పోవాలన్నా కష్టమే...పాడే వెనుక పది రాని పరిస్థితి శీర్షికతో ప్రచురించిన వార్తా కథనం అధికారుల్లో చలనం కలిగించింది. మంగళవారం స్మశాన వాటిక రోడ్డును ఎంపీడీఓ, విజయలక్ష్మి, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, తదితరులు సందర్శించారు. గ్రామపంచాయతీ గుడేబల్లూరులో తిమ్మప్ప చెరువు నుండి ఊర చెరువు వరకు నాలా నిర్మించుటకు, సిసి రోడ్డు వేయుటకు సర్వే చేయిం చారు. అదేవిధంగా ఇరిగేషన్ అధికారికి వినతి పత్రంతో పాటు గ్రామ పంచాయతీ తీర్మానం ఇవ్వడం జరిగింది. త్వరలో ఏస్టిమేట్ వేసి మంత్రికి ఇచ్చి ప్రత్యేక నిధులు వెంటనే మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## పదోన్నతులలో నిబంధనలు పాటించాలి

**- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య**

**వీపనగండ్ల, ఆగస్టు 6 (జనం సాక్షి) :** గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్, పి.ఎస్.హెచ్ఎంలకు ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతుల ప్రక్రియలో మార్గదర్శకాలు అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్ నాయకులు డిఇఓ అబ్దుల్ ఘనిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాతు కొన్ని పాఠశాలల్లో ఉన్న పోస్టులను రద్దు చేయకుండా అవసరమైన చోటకు బదిలీ చేయాలని కోరారు. పదోన్నతులో సీని యార్టీ లిస్టులు, ఎస్సీ ఎస్టీల రోస్టర్ మెరిట్ లిస్టులను బహిర్గతపరచా లని కోరారు. కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ ప్రోస ి డింగ్ వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణ య్య, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. శ్రీనివాసులు, శివారెడ్డి రాష్ట్ర నాయకులు కే.ఏసోఫ్, మద్దిలేటి , చంద్రశేఖర్,యూటిఎఫ్ నాయకులు హమీద్, బి. వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప, మురళి, డి .రాము తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ

**కృష్ణ, ఆగస్టు 5 (జనం సాక్షి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడెబల్లూర్‌లోని విద్యార్థులకు మంగళవారం పాఠశాల గుర్తింపు కార్డులను గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, దుస్తులు, నోట్ పుస్తకాలు పాటు ఐఎఫ్‌బిల ద్వారా విద్యాబోధన కంప్యూటర్ ల్యాబ్స్ ఏఐ టెక్నాలజీ ల్యాబ్స్ తీసుకువచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు,బెల్టులు అందజేశారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అర్జున్ తిరుమలరావు, చంద్రశేఖర్, రాజన్న, శ్రీనివాసులు, నర్మద,ఆనంద, రవి,భాగ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**కృష్ణ, ఆగస్టు 5 (జనం సాక్షి):**
జిల్లా కేంద్రంలోని మినిస్టేడియం గ్రౌండ్లో జూలై 26 శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో జడ్.పి.హెచ్.ఎస్, కృష్ణ మండలం కుస్నీ విద్యార్థులు 60 మీ., 600 మీ., లాంగ్ జంప్‌లో శివాని, మల్లికార్జున్ ప్రథమ స్థానం, ఎండీ.సన, స్వప్న ద్వితీయ స్థానం పొంది శివాని, మల్లికార్జున్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి వారిని అభినందిచారు. 6,7 హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంతోషి, ఉపాధ్యాయులు నర్సింములు, నరేందర్, ఖాసీం ఆలీ, ఉష, సౌమ్య, నర్సిములు, భారతి అభినందించారు.

## ఆల్బెండజో మాత్రలు తప్పకుండా ఇవ్వాలి

**- జిల్లా నోడల్ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ**

**వీపునగండ్ల ఆగస్టు 6 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 11వ తేదీన జరిగే డి వార్మింగ్ డే కార్యక్రమం గురించి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరిగే డి వార్మింగ్ డే కార్యక్రమంలో ఒకటి నుండి 19 సంవత్సరాలు గల పిల్లలకు ఆల్బెండుజో మాత్రలు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు 200 ఎంజి మాత్రను పొడిచేసి ఇవ్వాలని అన్నారు. మూడు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎం జి మాత్రులను పొడి చేసి ఇవ్వాలని అన్నారు. డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని రిజిస్టర్‌లో పకడ్బందీగా పొందుపరచాలని అన్నారు. మండల పరిధిలోని పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తప్పకుండా ఇవ్వాలని సలహా ఇచ్చారు. మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, ఆయుష్ వైద్యులు డాక్టర్ హేమ వర్ధన్,శ్వేత,కరుణ శ్రీ భాగ్యశ్రీ, ఆస్పత్రి సిబ్బంది దయామని, కాలమ్మ, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రిటైర్మెంట్ ఆర్మీ మట్ట చంద్రశేఖర్ గౌడ్ విరాళం అందజేత

**వెల్దండ ఆగస్టు 05 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలోని బీరప్ప గుడి నిర్మాణానికి వెల్దండ మండల సైనిక సంఘం అధ్యక్షులు మట్ట చంద్రశేఖర్ గౌడ్ 20 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం విరాళం అందజేశారు. ఆలయం కమిటీ సభ్యులు రిటైర్మెంట్ ఆర్మీ చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబాల్ యాదవ్, వెంకటయ్య, జంగయ్య, రామకృష్ణ, సుధా కుమార్, రాములు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.





## 'ఫోరెన్సిక్ ' ల్యాబ్ వ్యాన్‌ను ప్రారంభించిన ఎస్పీ

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 5 (జనం సాక్షి)**
నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్‌ను ఎస్పీ టి. శ్రీనివాసరావు మంగళవా రము జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్‌గా పనిచేస్తుందని అన్నారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి, ఆయా ప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలను ఫింగర్‌ప్రింట్స్, రక్తపు నమూనా లు, ఇతర ఆధారాలు సేకరించి, ప్రాథమిక విశ్లేషణలు చేసే ఈ వాహనం నేర పరిశోధన లో ముఖ్యమైనదని అన్నారు. సాయుధ దళ డిఎస్పీ నరేందర్ రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్.ఐ. వెంకటేష్, క్లూస్ టీం ఇంచార్జి ఎస్సై లు సుకుర్, స్వాతి, క్లూస్ టీం సిబ్బంది పరమేష్, దాకూద్ పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**- హాజరైన సీడీపీఓ రమాదేవి**



**చేర్యాల ఆగష్టు 05 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామములో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సిడిపిఓ రమాదేవి, సూపర్ వైజర్ పావని పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలతో చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా ముర్రపాలు గంటలోపు పట్టాలని అని, తల్లులు పిల్లలకు కచ్చితంగా రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పిల్లలకు అందించాలని తెలిపారు. బాలింతలు, గర్భిణీలు తీసుకునే ఆహారంలో ఐరన్, కాల్షియం పదార్థాలు ఉండేలా తినాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని 1,2,3 అంగన్వాడి సెంటర్ టీచర్లు, ఆయాలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ స్థాయి సమావేశం

**చేర్యాల ఆగష్టు 05 (జనంసాక్షి):**
బీజేపీ బూత్ స్థాయి సమావేశంలో భాగంగా మంగళవారం ధర్మారం గ్రామంలో మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బొంగోని సురేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కా రనికి ఉద్యమం చేయాలని, బీజేపీ బలోపేతం చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఊట్ల కొండల్ రెడ్డి, కుందారం బిక్షపతి, ఊట్ల బాలరెడ్డి, తరిగొప్పుల బాలయ్య, కొండూరి లింగయ్య, ఇప్ప మహిపాల్ రెడ్డి, గుడిసె కొమురయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

# అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచండి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 5 (జనం సాక్షి)**
ఖరీఫ్ –2025 సీజన్ త్వరలో ప్రారంభం కానునందున కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబరులో ఖరీఫ్ – 2025 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న అవసరమైన పరికరాల పరిశీలన, అవసరమైన పరికరాల ప్రతిపాదనలపై సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్స్, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, ప్యాడి క్లీనర్లు, ప్యాడి డ్రయర్లు, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, క్యాలిఫార్స్, హస్క్ రిమూవర్లు వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన పరికరాల వివరాలను 2 రోజుల్లో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించినున్న కనీస మద్దతు ధరలపై స్పష్టమైన అవగాహన ఏ.ఈ.ఓ. ల ద్వారా కల్పించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న పరికరాలు త్వరితగతిన మార్కెట్ కమిటీలకు తిరిగి అప్పగించాలని సంబంధిత శాఖ అధికారులు కో – ఆపరేటివ్, డిఆర్‌డిఓ శాఖలకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీనివాసరావు, డిఆర్‌డిఓఎఓ సిద్దయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కక్ష సాధింపులతో సిఎం రేవంత్ పాలన

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (జనం సాక్షి)**
కక్ష సాధింపులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు పాయింట్ ప్రజెంటేషన్‌ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎల్‌ఈడి ద్వారా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే లు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్ వీక్షించారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని చరిత్రలో చూడలేదని కక్ష సాధింపులతో రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. పాయింట్ ప్రజెంటేషన్ కాళేశ్వరంపై వాస్తవాలను మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రానికి, దేశానికి కూలంకుషంగా వివరించారని అన్నారు. రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు తీర్చుకోవడానికి అవస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభం కాకముందే కావాలనే కరెంట్ కట్ చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేరని, గతంలో కెసిఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి సమపాలనగా జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చిల్లర ప్రయత్నాలు, డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతోనే రైతులకు ప్రయోజనం అయ్యిందని రైతులకు మంచి చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిందలు వేయాలని తప్పుడు ఆరోపణలు చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. తప్పుడు ఆరోపణలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు చాలా ఓపికగా కృష్తంగా వివరించడం జరిగిందన్నారు.



కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఊరుకోరని కాంగ్రెస్ పార్టీకి సరైన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాళేశ్వరం పై కాంగ్రెస్ అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణలను హరీష్ రావు సవివరంగా వివరించడం జరిగిందన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ఆరాటపడుతుందని అదే తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రయోజనం పొందే ప్రయత్నం చేశారని అన్నారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్తు లో చంద్రబాబు ప్రధాని కావాలని వార్తలు వస్తుంటే చంద్రబాబుకు ప్రయోజనం చేకూర్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నాలు చేస్తుందన్నారు. అనంతరం సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, చింత సా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఆధార్ పద్ధతిన అటెండన్స్‌ను రద్దు చేయాలి

**- జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మలకు వినతి**

**సంగారెడ్డి, ఆగస్టు5(జనం సాక్షి)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఆధార పద్ధతిన అటెండెన్స్ ప్రవేశపెట్టిందని వెంటనే వాటిని రద్దు చేయాలని పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుండయ్య, జిల్లా కార్యదర్శి ఈర్నా భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వృత్తి రీత్యా అత్యవసర సేవలు ఉంటే 24 గంటలు కూడా విధులు నిర్వహించే పరిస్థితి ఉంటుందని ఆధార్ పద్ధతిన అటెండెన్స్ అమలు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని వారన్నారు. వెంటనే ఆధార్ పద్ధతిన కాకుండా పాత పద్ధతిన అటెండెన్స్ తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో



పి. లక్ష్మినారాయణ, పి. సుగు ణాకర్, పి. మహేల, పురుషోత్తం, కే.శాంత, నాజి, రత్నకుమారి, కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడి కేంద్రాలదే

**చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత అంగన్వాడి కేంద్రాలదే**

**చిన్నపిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించేందుకు కృషి చేయండి**

**అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్, పి ప్రావిణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (జనం సాక్షి)** చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత పూర్తిగా అంగన్వాడి కేంద్రాలదేనని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఉన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ బోధనా విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. పిల్లల తల్లిదండ్రులు ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అంగన్వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం ఉండాలన్నారు ప్రతి చిన్నారికి అవసరమైన పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్య బోధనలు బోధన ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని, పిల్లల అభివృద్ధి పై అసెస్మెంట్ కార్డులలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని, చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, అంగన్వాడి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రియాన్స్‌సు పరిశ్రమలో గ్యాస్ లీక్

హాస్పిటల్‌కు తరలిం చారు. విషయం తెలుసుకున్న మనోహ రాబాద్ పోలీసులు పూర్తి వివరాలను సేకరి స్తున్నారు. అయితే గతంలో పలుమార్లు ఈ విష వాయువు లిక్ కావడంతో కంపెనీ సమీ పంలోని వృక్షాలు ఎండిపోవడం, ఆకు రాలిపోవడం, పక్షులు చనిపోవడం లాంటివి జరిగేవని కూచారం గ్రామస్తులు తెలిపారు. గ్యాస్ లీక్ కాకుండా ప్రభుత్వం జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రత్నపురి కళాశాలలో డిప్లొమాలో స్పాట్ అడ్మిషన్లు

**హత్నూర, ఆగస్టు 5 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులో గల రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని నిర్వహ ణ అధికారి రఘు తెలిపారు.సిఎస్ సి,ఈసీఇ, ఇఇఇ, ఎమ్ ఈసి గ్రూపుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయ న్నారు. రత్నపురి కళాశాలలో మూడేళ్ల పాటు డిప్లొమా చేయాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు ప్రవేశం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# పాఠశాల అభివృద్ధికి సహకారం



**నర్వ ఆగస్టు 05 (జనం సాక్షి) :** తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా చేయూతని అందించాలనే లక్ష్యంతో 2001 -02 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధి కి సహకారం అందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ తెలిపారు. నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆర్.అయ్యన్న, డి.దివాకర్‌ల ఆధ్వర్యంలో ఆ బ్యాచ్ తరపున పాఠశాలలోని వాటర్ ప్లాంట్ దగ్గర తాగునీటి, హ్యాండ్ వాష్ పాయింట్స్‌కు సుమారు 35,000/- ఖర్చుతో టైల్స్ వేయించడం జరిగిందన్నారు. ఇట్టి ప్లాంటును నర్వ మండల తహసిల్దార్ మల్లారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ బి.రామ్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. గత విద్యా సంవత్సరం పనిచేయకుండా ఉన్నటువంటి ప్లాంట్‌ను తొలగించి దాని స్థానం లో 1 లక్ష రూపాయల ఖర్చుతో 500 ఎల్‌పిహెచ్ సామర్థ్యం గల వాటర్ ప్లాంట్ మిషన్‌ను ఇదే బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఏర్పాటు చేయించటం జరిగిందన్నారు.

తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా చేయూతని అందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యం లో పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం,ప్రకాష్,శ్రీశైలం, శ్రీనివాసులు,మురళి ప్రసాద్, విజయ లక్ష్మి, రాజు,స్నేహ, అబ్దుల్ సలీం,విజయకుమార్,సురేష్,స్వరూప, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణమాఫీకి ప్రతిపాదనలు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి, 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు నారాయణపేట చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆమె ఛాంబర్‌లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించారు. 2017 ఏప్రిల్ నుండి మార్చి 2024 మధ్య కాలములో చేనేత రుణాలు తీసుకున్న 118 మంది చేనేత కార్మికులకు సంబంధించిన రుణాలు మాఫీ చేసేందుకు కమిటి ద్వారా ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత శాఖ అర్ డి.డి.పద్మ, ఎ.డి బాబు, నాబార్డ్ డి.డి.ఎం. షణ్ముఖ చారి, కో ఆపరేటివ్ సహకార అధికారి రాంగోపాల్, నాబార్డ్ డీజీఎం, చేనేత జౌళి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు కావాలి : డాక్టర్ హేమలత



**మానవపాడు, ఆగస్టు 5 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు కావాలని డాక్టర్ హేమలత అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ హేమలత అధ్యక్షతన, ఆశాడే మీటింగ్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తగు సూచనలు చేశారు. హెలెన్, అబేదుల్లా, అక్కమ్మ, ఆస్పత్రి పర్యవేక్షకులు చంద్రన్న, సోనీ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వివాహిత మృతి

**- అత్తవారింటిపై దాడి**



**శివ్వంపేట ఆగస్ట్ 5 :** కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని చండీ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సిద్దిపేట జిల్లా ఎలకంటి గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాణి ని మండల పరిధిలోని చండి గ్రామానికీ చెందిన కుమ్మరి దాచారం సతీష్ కు ఇచ్చి ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. కొంతకాలం సాఫీగా సాగిన వీరి సంసార జీవితంలో మంగళవారం ఉదయం అత్త, కోడళ్ల మధ్య వంట కూర విషయంలో ఇరువురికి తగదా జరిగింది. దీంతో మనస్థాపానికి గురైన నాగరాణి (25) మధ్యాహ్నం సమయంలో ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న మృతు రాలి కుటుంబీకులు, బంధువులు వాహనాలలో చండి గ్రామానికి చేరుకొని అత్తవారింటిపై దాడి జరుపుతూ టీవీ, కారు, రేకులు, ఇతర వస్తువులు పూర్తిగా ధ్వంసం చేస్తూ, దాడులకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజు, స్థానిక ఏఎస్ఐ సాయిలు సిబ్బందితో చేరుకొని శాంతి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**పాపన్నపేట, ఆగస్టు 05 (జనంసాక్షి):** గ్రామాలలో ఫీవర్ సర్వేను వైద్య సిబ్బంది పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం పోడ్చన్ పల్లి ఆసుపత్రిని పివో నవ్య తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వరాలతో బాధపడే రోగులకు అందించే వైద్యా వివరాలను జిల్లా కార్యాలయానికి తెలపాలన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.మందులను,పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికీ తగు సూచనలు చేశారు. మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ రావు,వైద్య సిబ్బంది యశోద,ఆలీ,ఇంద్ర,హాజీ,ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# తల్లిపాలలోనే వ్యాధి నిరోధక శక్తి



**సంగారెడ్డి, ఆగస్టు 5 (జనం సాక్షి)** తల్లి పాలలో అధిక పోషక పదార్థాలూ సమపాళ్లలో ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకల్ గ్రామంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ హాజరై గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. తల్లిపాలు తాగిన శిశువుల్లో యాండీబాడిస్ వృద్ధి చెంది ఇన్ఫెక్షన్స్, నిమోనియా, డయేరియా వంటి వ్యాధులు సోకకుండా నివారిస్తాయని సూచించారు.

**నవజాత శిశువుకు తల్లిపాలు అమృతం**

**ఉర్కొండ ఆగస్టు 05, (జనం సాక్షి) :** నవజాత శిశువులకు తల్లిపాలే అమృతం లాంటిదని ప్రతి బాలింత శిశువులకు రెండేళ్ల వరకు తల్లిపాలే ఇవ్వాలని కల్వకుర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఊరుకొండ మండలం లోని జగబోయినిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ సంతోష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి హాజరై, గర్భిణీలు, బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను, ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆమె సూచించారు.

